

# తీరని కోరిక

రచన: గిరిజం

అది డిశంబర్ నెల రెండవ వారం. చలి ఎముకలు కొరికేస్తోంది. దట్టంగా పొగమంచు ఆవరించి వుంది. రాత్రి షుమారు రెండున్నర గంటలయింది. ఆ మంచువల్ల డామ్ పొడవునా అమర్చబడ్డ ఫ్లడ్ లైట్లు తమ సహజకాంతిని కోల్పోయి వెలవెలపోతున్నాయి. వరుసమీద నాలుగు డంపర్లు బారో ఏరియానుండి మట్టిని డామ్ మీద డంప్ చేయడానికి వస్తున్నాయి, డంప్ చేసినవి వరుసగా తిరిగిపోతున్నై. నిశ్శబ్దంగా, నిశీధంగా ఉండవలసిన ఆ సమయంలో ఆ ప్రదేశమంతా యంత్రాల రణగుణధ్వనులతోనూ — ఫ్లడ్ లైట్ల కాంతి పుంజాలతోనూ సందడిగా — పట్టపగల్లా వుంది దూరాన్నించి సమీపిస్తున్న డంపర్ల

లెట్లు కొరివిదెయ్యాలు రొదచేసికొంటూ దాడికి వస్తున్నాయాన్నట్లున్నాయి.

బలిమెలా కొండ ప్రదేశం. ఇది ఒరిస్సా రాష్ట్రంలో కోరాపుట్ జిల్లాలో – ఆంధ్రసరిహద్దు ప్రాంతంలో వుంది. ఏజన్సీ ప్రదేశం, ఎత్తు సుమారునాలుగు వేల అడుగులు వుంటుంది. విశాఖపట్నం జిల్లాలో ఎగువశీలేరు ప్రాజెక్టుకి పదిమైళ్ళ మారంలో ఉన్న ఈ ప్రదేశంలో శీలేరు నదికి–ఆంధ్ర–ఒరిస్సారాష్ట్రాలవారు ఉమ్మడిగా డామ్ నిర్మిస్తున్నారు. రమణీయమైన ప్రకృతి. చుట్టూ వృక్షాలతో నిండిన ఎత్తయిన కొండలు. రాత్రులు డామ్ రణగుణధ్వనికి దూరంగా– నదితీరాన్న కూర్చుంటే గలగలమంటూ ప్రవహించే నది–ఆవలితీరంలో చెట్లమీదనుండి రకరకాల పక్షుల కిలకిలారావములు పగలంతా కప్పించి – రాత్రి చలిమంట దరి కూర్చుని వేణు వూదుకుంటూ పాటలు పాడుకునే ఆ ప్రదేశపు ఆదిమజాతి ప్రజలు. (వీళ్ళని "పరజాలు" అని అంటారు.) సూర్యోదయ మవడంతో మంచు కరుగుతూంటే పశ్చాత్తాప – పరితప్తమయి ఔన్నత్యాన్నందించిన హృదయంలా – నిర్మలంగా కనిపించే పర్వతశిఖరాలు. ఓహ్ వ్రాయాలంటే చాలవుంది– చూడాల్సిందే. ఇంతకీ అసలువిషయంలోకి వదాం. ఆ సమయంలో, ఆ విపరీతమైనచలిలో బ్రిటిష్‌కాలం నాటి మిలిటరీకోటు వేసికున్నా వణికిస్తూన్న చలిలో మూడవషిఫ్టు అంటేరాత్రిపది గంటలనుంచి ఉదయం ఆరుగంటలవరకూ నన్నమాట. కట్ఆఫ్ ట్రెంచ్‌లోపని ఇన్‌స్పెక్టు చేద్దామని బయలుదేరాను. దారిలో ఓ చలిమంటదగ్గర ఇద్దరు మనుష్యులు కాచుకోవడంచూసి వాళ్ళను సమీపించేను. అందులో ఒకడు 'చినబాసి' నా రాకను గమనించి లేచి నిలబడి నమస్కారం చేశాడు. "ఏం! చినబాసీ! ఒరియాభాషలో అడిగాను.

"ఏం చేయమంటారుసార్! నాలాంటి ముసలివాడు ఈ చలిలో ఏం చేయగలడు సార్. మీరుపెద్దవారు. కోట్లు అవీఉన్నై. మాలాంటివాళ్ళకు ఎలావుంటాయి సార్? ఇపుడేవచ్చాను సార్. దంపర్లకి సిగ్నల్ ఇవ్వడానికి అక్కడ కారుణ్యం వున్నాడు సార్!" ఆ మాటలుచెప్తూన్న చినబాసిని పరీక్షించాను. వయస్సు 55వుంటుంది, అంతలావూగాక–సన్నంగాకమధ్యస్తంగా ఉండేదేహం, సడలిపోయిన కండలు– వయసులో ఉన్నపుడు మంచిదృఢకాయుడని ఋజువు చేస్తున్నాయి. బట్టతల, తెల్లగానుండిన మీసాలు, లోతుకుపోయి విషాదాన్ని స్ఫురించేకళ్ళు, రాటుదేరిన ముక్కు. గంభీరంగా ఉంటాడు. మాట తీరు – అనేకవిషయాల్లో అతని అభిప్రాయాలూవింటే సంస్కారం వున్నవాడిలా కనిపిస్తాడు. ఎందుకోఅతనిగూర్చి పూర్తిగా తెలిసికోవాలనిపించింది "ఏం చినబాసి ఈ ముసలి వయసులో కూడా పనిచేస్తున్నావు? నీకు కొడుకులు లేరా?" అని అడిగాను

ఆమాట వినడంతోటే అతని ముఖం మీద విషాదఛాయలు మబ్బుల్లా కమ్ముకుం

ఆ మంటల వెలుగులో చూడగలిగాను. విషాదంగా అతనోనవ్వు నవ్వాడు. అతను నవ్వినపుడు ఎప్పుడూ ఖారాకిల్లీ నమలటం వల్ల గారెక్కిన పళ్ళు మాలాగే ఇతను కూడా తననిజస్వరూపాన్ని పోగొట్టుకుని మనుగడ సాగిస్తున్నాడని చెప్పినట్లున్నై ఆ నవ్వులో నిర్లిప్తత-నైరాశ్యం, వేదాంతం, విషాదం కనుపిస్తున్నాయి. ఏం చెప్పనుసార్! అదంతా ఓపెద్దగాథ. చెప్పాలంటే చాలసమయం తీసికుంటుంది.

ఫర్వాలేదుచెప్పు. ఈ రోజుఆక్షేపనేం లేదు. దంపర్లు ఓటీవస్తునై అరగంటకి.

"అయితే కూర్చోండి సార్! నిల్చొనే మాట్లాడుతున్నారు, ఉండండి. ఆఫీసులోకి వెళ్ళి స్టూలుతెస్తాను" అంటూ నిష్క్రమించాడు. శరీరమనే ఈ యంత్రానికి హీట్ సప్లయిచేద్దామని ఓ సిగరెట్ ముట్టించాను. ఈ లోగాబన్నబాసి స్టూలు తెచ్చాడు. దానిమీద చతికిలబడ్డాను.

అతను ఒరియా భాషలో మొదలు పెట్టాడు. "మాది పూరిజిల్లాలో "గోప్" అనే చిన్నఊరు. మానాన్నగారు అక్కడే పేరుమోసిన రైతు. స్వతహాగా సారవంతమైన భూమిఅవటంవల్లనయితేనేమి మా కృషివల్లనయితేనేమి ప్రతియేటా పంట సమృద్ధిగా పండేది. మాయిల్లు ఎప్పుడూ కలకల్లాడుతూండేది. మానాన్నకునేనొక్కడినేమగసంతానం. తోడబుట్టినఇద్దరిఅక్కలకి మా జిల్లాలోనే మరొక రైతుకుటుంబానికిచ్చి సంబంధం చేశారు. వాళ్ళు కూడా బాగా కలవాళ్ళే. నాకు పదహారు ఏళ్ళప్పుడనుకుంటా – నాన్న ఆరోగ్యం క్షీణించి మంచానపడ్డాడు. డాక్టర్లు 'క్షయ' వ్యాధి అని నిర్ణయించారు. మా నాన్న మంచమెక్కడంతో మాకుటుంబ పరిస్థితి చుక్కానిలేని నావలా అయింది. సరిగ్గా చూడ్డానికి ఎవరూ లేకపోవడంతో వ్యవసాయం బాగా దెబ్బతింది. అంతకుముందు ఎంతో నమ్మకంగా ఉంటూండే కవులు దార్లు కూడా మోసగించి పంట కాజేసేవారు. మా అమ్మకు–నాకూ ప్రవాహానికి ఎదురీదుతున్నట్టుగా ఉండేది. మా నాన్న ఆ వ్యాధితో రెండేళ్ళు హోరా – హోరీ పోరాడి మరణించడంతో మా పరిస్థితి నట్టేట్లో చిల్లుపడ్డ నావలో ప్రయాణిస్తున్నట్లుగా ఉంది. అలాంటి సమయంలో దేవుడు పంపినమాతలాగ మా నాన్నగారి అంత్యక్రియలకి వచ్చిన ఆయన బాల్య స్నేహితుడు మాకు ఆసరాగా నిలిచాడు. అప్పటికే మా ఆర్థిక వ్యవస్థ బాగా పతనమయింది. అప్పులు తీర్చగా మాకు పదెకరాలు మాత్రం మిగిలింది. అదిచాలు నాకు –అమ్మకీ సుఖంగా కాలం గడచిపోటానికి. అప్పటికి పదవతరగతి చదువుతున్న నేను ఇక చదువుకి స్వస్తిచెప్పి వ్యవసాయంలో ప్రవేశించా. దాదా (మా నాన్న స్నేహితుడు) అడపా–తడపావచ్చి మాకు సలహాలిస్తూ–సహాయం చేస్తూ– నా కాళ్ళ మీద నేను నిలబడేట్టు చేయడమేగాక తనతమ్ముడి కూతురునిచ్చి నన్నో ఇంటివాడ్ని చేశాడు. నాకృషితో– మాజీవితాల్లో తిరిగి ఆనందజ్యోతులు వెలగనారంభించేయి. మా జీవితాలు ఏ ఆటూపాట్లూ లేక ప్రశాంతంగా సాగిపోతున్న సమయంలో మా అమ్మ మమ్మల్ని దుఃఖ

సాగరంలో ముంచి శాశ్వతంగా కన్ను మూసింది. నాకు ఇరవై ఏళ్ళు వచ్చే సరికి నేను ఇద్దరి కొడుకుల తండ్రి నయాను. పెద్దవాడు అంతా వాడి తాత పోలికే. వాడే నా ఆరవప్రాణం. కాని విధి చాల క్రూరమైనది. పదవయేట వాడు కలరావ్యాధికి గురై మరణించాడు. ఇక నాకు మిగిలిందల్లా నా చిన్నకొడుకు 'అధీర్' మాత్రమే. చదువులో ఎప్పుడూ మొదటివాడుగా – చురుగ్గా వుండేవాడు. ఎప్పుడూ ఏదో మాట్లాడుతూ–నవ్వుతూ – నవ్విస్తూ– తూలుతూ చలాకిగా ఉండే వాడు ఇంటరు ప్యాసయి మా వృత్తికి అనుగుణంగా వ్యవసాయంలో పట్టా పుచ్చుకున్నాడు. మా పల్లెలో వ్యవసాయ రంగాన్ని అధునాతనంగా పురోగింపచేసి, అధికోత్పత్తిలో ప్రగతిని సాధిస్తాననే వాడు. రకరకాల మేలురకపు విత్తులు తెచ్చి వాటిమీదఏవేవో పరిశోధనలుచేసి, రసాయనిక ఎరువులు వాడి పంపింగు సెట్లూ మొదలయినవి ఎన్నో చేసేవాడు. వాడి ఆశయం చాలావరకు సిద్ధించింది కూడ. తిరిగి విధి మమ్మల్ని శపించింది. వాడ్నిచూసి గర్విస్తూన్న నా గర్వాన్ని భంగపరచడానికా అన్నట్టు విధి వక్రించింది. ఎపుడూ కలకల్లాడుతూ నలుగురికీ ఆనందం పంచిపెట్టి తనూ ఆనందించే నా బాబు ముఖాన్న ఆ నవ్వు– ఆ ప్రఫుల్లత మాయమయింది. చాలా నిర్లిప్తంగా, మందకొడిగా – మందమతిగా – ఓ విధమైన పిచ్చివాని ధోరణిలో పడ్డాడు. ఈ హఠాత్పరిణామం నన్నుచాల కల్లోల పరిచింది.

**'నవల వెయిట్'**

"మీ నవల బాగుంది కాని వెయిట్ లేదండి" ఎడిటర్ అన్నాడు. భలేవాడివయ్యా కేజీకి వంద గ్రాములు తక్కువగావుంది. ముందే వెయిట్ చూపించాను అన్నాడు రచయిత.

—మాస్టార్ జీ.

నాకేంతోచేదికాదు. బాల్యంలో విధి నన్ను విధంగా హింసించింది. వృద్ధాప్యంలో అయినా ప్రశాంతంగా రోజులు గడిపే అదృష్టం లేకుండా పోయింది. ఓ సారి ఉదయాన్న ఎక్కడికో వెళ్ళిపోయిన నా బాబు మరి తిరిగి రాలేదు. చుట్టుప్రక్కల పల్లెలు–బస్తీలు అన్నీగాలించాను. కాని ఫలితం శూన్యం. ఈ విధంగా సుమారు 40రోజులు గడచినాయి. వాడు కనిపించని కొద్దిరోజులకే వాళ్ళమ్మ బెంగతో మంచాన పడింది. అసలే హృద్రోగం మనిషి ఈ మానసిక వ్యధలతో కుమిలి కుమిలి కృశించి నన్నీలోకంలో ఒంటరిగా ఈ కష్టాలన్నీ అనుభవించమని యెరగావదలి కనుపించని తనచిన్న కొడుకుని తుది సారిగా తలచుకొని ఏనాడో తనకు శాశ్వతంగా దూరమయిన పెద్దకొడుకుని చేరుకుంది ఆ రోజునుండి నేనుఏమి చేసే వాడినో నాకేతెలియదు. ఎప్పుడో బుద్ధిపుడితే ఏదోతినిఎక్కడో పడుకునేవాణ్ణి. ఇలాంటి సమయంలో నా యీ జీవిత నాటకరంగంలో ఒకక్రొత్తమెలిక ప్రారంభమయింది.

ఈ జీవితంలో ఇంకా మనః క్లేశం అనుభవించాల్సివుంది గాబోలు. ఓ నాడు హఠాత్తుగా నా కొడుకు అధీర్‌ని వాళ్ళ స్నేహితులు తిరుగుతూండగా చూసేరుట. తీసికొచ్చి నాకప్పగించేరు. నా అధీర్ వచ్చాడన్న ఆనందం నాలో లేదు. ఆ ఆనందం అధీరే నాకు కలగనివ్వలేదు. ఎపుడూ, వాడి గదిలో తలుపులు మూసుకుని ఏదో ఆలోచించేవాడు. ఎవ్వరితోనూ మాట్లాడేవాడు కాదు. భోజనం తీసికెళ్ళి చెయ్యమని బ్రతిమాలితే విసిరి గిరాటువేసి అందులో విషం కలిపి నన్ను చంపడానికి ప్రయత్నిస్తున్నావనేవాడు. అలాంటి మాటలు ఏ తండ్రి హృదయానికి రంపపు కోతల్లా ఉండవు? ఎపుడో వెళ్ళి హోటల్లో భోంచేసేవాడు. ఇంటిలో నా చేతుల మీద ఆఖరికి మంచి నీళ్ళయినా త్రాగేవాడు కాదు. నెలకి రెండు మూడుసార్లు చేతికి అందిన డబ్బుతో ఎక్కడికో వెళ్ళిపోయి వారం పది రోజుల తర్వాత తిరిగివచ్చేవాడు. "నాయనా! అధీర్ నన్నెందుకిలా బాధిస్తావని అడిగితే మాట్లాడేవాడు కాదు. ఈవిధంగా మూడేళ్ళు గడిచాయి. వాడానందంగా వుంటే చాలనీ, వాడు బాగుపడ్తాడన్న ఆశతో జీవిస్తూ ఇదంతా వాడిదే కదా అని, నా సర్వస్వాన్ని అమ్మి వాడెంత అడిగితే అంత–ఎపుడడిగితే అపుడు ఇచ్చేవాణ్ణి. ఇలా జరుగుతూంటే. బాబూ! మీకు వేరే చెప్పక్కరలేదు కదా! ఆ ఆస్తి అంతా కరిగి అప్పులు పెరిగిపోయాయి. అప్పుల వాళ్ళు ఇల్లు వేలం వేశారు. అప్పులు పోగా రెండువేల రూపాయలు మాత్రం మిగిలింది. ఆ ఊళ్ళోనే చిన్న యిల్లు అద్దెకు పుచ్చుకుని నా అధీర్ కోసం ఎదురుచూస్తూండేవాడ్ని. ఎపుడూలాగే హఠాత్తుగా వచ్చి డబ్బిమ్మని అడిగేడు. "నాయనా! అధీర్! నీకీపాటికి అంతా తెలిసేవుంటుంది. నా దగ్గర యిక డబ్బులేదు. నీవింక ఎక్కడికి వెళ్ళడానికి వీల్లేదని" ఖచ్చితంగా చెప్పేను. ఏమనుకున్నాడో ఏమో రెండురోజులు ఇంటి


విజయధ్వజ

పురుషుల నరములకు పటుత్వమును కల్గించి అన్ని విధములైన దాంపత్య లోపములను నివారించి నూతన యవ్వనమును పెంపొందించును.

బాలాజీ పేటెంట్ అండ్ డ్రగ్స్,

Estd 1970

విజయా టాకీసు వద్ద — విజయవాడ-2

పట్టునేవున్నాడు. ఓనాటి రాత్రి ఆ రెండు వేలతో మాయమయ్యాడు. పోతూ ఓచీటీ వ్రాసిపెట్టిపోయేడు. అందులో ఎక్కడికో దూరప్రాంతాలకు పోతున్నాను. మరిక తిరిగివస్తానన్న ఆశ ఏమాత్రం పెట్టుకోవద్దు. నన్ను వెదికించటానికి ఎటువంటి ప్రయత్నాలు చెయ్యవద్దు.

ఇట్లు,

అధీర్

ఇది బాబు ! నా జీవితచరిత్ర.అప్పటి నుంచి నా అధీర్ కనిపించకపోతాడా అన్న ఆశతో ఇలా ఊరూరా తిరుగుతూ జీవిస్తున్నాను. ఈ జీవుడు వాడిచేతుల మీదుగా పోవాలి—అపుడే నా ఆత్మకు శాంతి.".

అయితే "బనబాసీ! అధీర్ అలా అయిపోవడానికికారణ మేమిటి" అడిగాను.

"ఏం చెప్పను సార్! ఈ ప్రపంచంలో మానవుడు తోటి మానవుడికిచేసే


అంత ఆరోగ్యవంతమైన కేశములు మీకూ సాధ్యమే



కేశవృద్ధికి కేశవర్ధిని మంచిటానిక్. తలమీద వెంట వెంటనే బాగా మర్దించినపుడు, వెంట్రుకలకు పుష్టినిస్తుంది. వాటిని ఆరోగ్యవంతంగా వుంచి, జీవకళ ఉట్టిపడేలాచేస్తుంది. పుష్కలమైన, ఆరోగ్య కరమైన కేశసంపదకు గత ముప్ఫయిఏళ్లగా పురుషులు, స్త్రీలు కేశవర్ధినిపై ఆధారపడివుంటున్నారు.
నేడే ఒక సీసా తీసుకోండి. కుటుంబం మొత్తానికి విడిగా వుంచదగినది.

కేశవర్ధిని
రెడీ మిక్స్
షాంపూ





కేశవర్ధిని ప్రాడక్ట్స్, మద్రాసు14.

డిస్ట్రిబ్యూటర్లు : ప్రగతి ఏజెన్సీస్, పులిపాటివారి వీధి, విజయవాడ–1

ఆపకారం ఏ అడవి మృగంవల్లగాని విషసర్పాలవల్లగాని జరుగదు. నేను పచ్చగా వుండడం, నా బాబు అలా ఆ వూళ్లో నలుగురినోట్లో నాలుకగా వుండటం సహించలేని నా విరోధి విషప్రయోగం చేశాడు. దానివల్ల వాడు అలాచావక బ్రతకక పిచ్చివాడయి తోటి మానవ సమాజానికి దూరమయ్యాడు."

బనబాసి చెప్పిన ఈ గాధవిని బరువెక్కిన హృదయంతో అక్కడనుండి కదిలేను. బనబాసి కూడ మరో పైపుకు పోయాడు తనపని చూసుకోడాన్కి. కట్ ఆఫ్ బెంచ్‌లో నిలుచున్నానన్న మాటే గాని నా మనస్సులో పలురకాల ఆలోచనలు ముసరటం ప్రారంభించేయి. కొందరి జీవితాలు ఇలా చాల విచిత్రంగా వుంటాయి యెండమావుల్లాగ. ఈ విశాల విశ్వంలో ఈలాంటి వ్యధాపూరిత గాధలెన్ని వున్నాయో!?! అయితే బనబాసి కోరిక తీరుతుందా? లేదా?? ఇంతలో నా ఆలోచనలకీ అంతరాయం కలిస్తూ నా ప్రక్కనుంచి ఓ డంపర్ బయ్‌మంటూ దయ్యంలా దూసుకుపోయింది. నా ఆలోచనలకి కళ్ళెం బిగించి కార్యాన్ముఖుడ్ని కాబోతున్నంతలో దూరాన్న కోలాహలం మనుషుల అరుపులూ వినిపిస్తే గబగబా అటు వెళ్ళాను. దూరాన ఒక గుంపు ఏమిటో చూస్తున్నారు. మధ్యన డంపర్. "డ్రయివరి సోలాకి మారో" అని అరుపులు, అంతా భయంగా అటు ఇటు పరిగెడుతున్నారు. **ఆతృతతో గుంపుని చీల్చుకుని** మధ్యకి వెళ్ళి చూశాను. నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను. అతి దారుణమైన దృశ్యం కొద్ది క్షణాల క్రితం నాతో తన దీన జీవితగాధను చెప్పిన బనబాసి రక్తం మడుగులో విగతజీవుడై పడివున్నాడు. అతని ప్రక్క తుప్పలా పెరిగిన గడ్డం,తల,చిరిగిమాసిపోయినబట్టలూ చూడ్డానికి పిచ్చివానిలా కన్పిస్తూన్న మనమానవాకారం రక్తపుమడుగులో పడివుంది. ముఖం పోల్చుకోలేనంతగా చితికిపోయింది. డంపర్ బ్రేకులు పట్టుకపోవడం, అది బనబాసీమీదకు దూసుకుపోవడం చూసి, యెక్కడనుండో ఈ వ్యక్తి సుడిగాలిలా దూసుకువచ్చి, బనబాసీని ఆ ఘోరప్రమాదంనుండి రక్షించబోయి తానుకూడా ఆ డంపర్ క్రింద పడి దారుణంగా ఘోరమరణం పొందేడు. ఆ అభాగ్య జీవికోసం నా హృదయం బాధతో మూలిగింది. బనబాసి డంపర్‌కి సిగ్నల్ ఇస్తున్నాడట. మంచి స్పీడులో వస్తూన్న డంపర్ బ్రేకులు పట్టకపోవడంవల్ల డ్రయివరు వశంతప్పి, వృద్ధుడయిన బనబాసి తప్పించుకునే లోపల, బనబాసిని ఆ ప్రమాదాన్నుండి తప్పించబోయి, ఆ అగంతకుడుకూడా ఈ ఘోరప్రమాదానికి గురైప్రాణాలను కోల్పోయారు. వారి ఆత్మకుశాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ రెండునిమిషాలు మౌనం వహించి అటునుండి బయటకు వచ్చేశాను ఇక ఆ దారుణదృశ్యం చూడలేక.